
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


# సింహాసన ద్వాత్రింశిక: నీతిబోధ మరియు సామాజిక చైతన్యం


గొడుగులూరి గాయత్రి

పరిశోధక విద్యార్థిని. Ph.D తెలుగు,

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.

Email: 25htph11@uohyd.ac.in



## వ్యాస సంగ్రహం:

తెలుగు సాహిత్యంలో నైతిక, సామాజిక విలువలను ప్రజలకు చేరవేసిన ప్రముఖ కథాకావ్యాలలో సింహాసన ద్వాత్రింశిక ఒక విశిష్టమైన స్థానం పొందింది. 15వ శతాబ్దానికి చెందిన కొరవి గోపరాజు రచించిన ఈ కావ్యం విక్రమార్కుని గుణగణాలు, దాతృత్వం, ధర్మనిరతిని 32 సాలభంజికల కథల ద్వారా తెలియజేస్తూ, ఆ కాలపు సామాజిక నిర్మాణాన్ని మరియు మానవ విలువలను ప్రతిబింబిస్తుంది. ఈ పరిశోధన పత్రంలో సింహాసన ద్వాత్రింశికలో ప్రతిఫలించిన గురుభక్తి, సత్సంగతి, పరోపకారం వంటి నైతిక విలువలను విశ్లేషించడం జరిగింది. ముఖ్యంగా దానగుణం, అభయదానం, సత్సంగతి, ఆత్మ నియంత్రణ, వాక్పటిమ వంటి విలువలు వ్యక్తిత్వ వికాసానికి ఎంత ముఖ్యమో ఈ పత్రం వివరిస్తుంది.

అదేవిధంగా, ఈ నైతిక విలువలను ఆధునిక సమాజంతో అనుసంధానిస్తూ విద్యా వ్యవస్థ, ఉద్యోగ రంగం, సామాజిక సంబంధాలు, నాయకత్వం, ప్రభుత్వ పరిపాలన, యువతలో పెరుగుతున్న వ్యసనాలు వంటి సమకాలీన అంశాలతో పోల్చి పరిశీలించడం జరిగింది. సింహాసన ద్వాత్రింశిక కేవలం పౌరాణిక కథాకావ్యంగా మాత్రమే కాకుండా, సమాజానికి మార్గనిర్దేశం చేసే ధర్మనీతిశాస్త్ర గ్రంథంగా శాశ్వత నైతిక విలువలను నేటి తరాలకు అందించే సాహిత్య దీపస్తంభంగా ఈ కావ్యం నిలిచినదని ఈ వ్యాసం విశ్లేషిస్తుంది.



**కీలక పదాలు:** తెలుగు సాహిత్యం, కొరవి గోపరాజు, సింహాసన ద్వాత్రింశిక, నైతిక విలువలు, గురువు, ఆశ్రిత రక్షణ, సామాజిక సమతుల్యత.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

## 1. ఉపోద్ఘాతం

తెలుగు సాహిత్యం శతాబ్దాలుగా రూపాంతరం చెందుతూ వచ్చినప్పటికీ, దాని అంతరంగ సారాంశం ఎల్లప్పుడూ 'నీతి' అనే ధ్రువతార చుట్టూ తిరుగుతుంది. కథ, కావ్యం, గాథ, పద్యం అన్నీ మనిషి అంతరాత్మను ప్రకాశవంతం చేసే విలువలను ప్రతిపాదించడమే లక్ష్యంగా సాగాయి.

కథ మనిషి బుద్ధిని వికసింపజేస్తుంది. వికసింప చేయడం అనేది కథాకథన శక్తి మీద, కవి ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది. కథ వస్తు ప్రధానమై, రమణీయ కథన శోభితమై, మనోరంజనంతో పాటు నీతిని, వ్యవహార దక్షతను, కార్యకుశలతను, ధర్మ ప్రబోధాన్ని, ఉత్తమ గుణాలను పెంపొందించే దిశగా ఉంటుంది.

తెలుగు సాహిత్యంలో కథాకావ్యాలలో చెప్పుకోదగ్గ విశిష్టమైన కావ్యం **సింహాసన ద్వాత్రింశిక.** దీనిని 15వ శతాబ్దికి చెందిన కొరవి గోపరాజు రచించారు. ఇతని తల్లి కామాంబిక. తండ్రి కసవరాజు. "సింహాసన ద్వాత్రింశిక"లో పన్నెండు అశ్వాసాలున్నాయి. 32 సాలభంజికలు గల విక్రమాదిత్యుని సింహాసనం కాలాంతరాన భోజరాజుకు లభించింది. ఒక సుముహూర్తంలో భోజుడు దానిని అధిష్ఠించడానికి వెళ్ళేటప్పుడు ఒక్కొక్కసారి ఒక్కొక్క సాలభంజిక అతన్ని అడ్డగించి విక్రమార్కుని సాహస పరాక్రమ ఔదార్య గుణాలను కథలుగా చెప్తాయి. ఈ కావ్యం "విక్రమార్కచరిత్ర" అను సంస్కృత గ్రంథానికి అనువాదం. తన గ్రంథం అనువాదమని కవి అవతారికలో చెప్పుకున్నాడు. గోపరాజు కవిత్వం ధారాశుద్ధి కలిగి, సామెతలు, నుడికారాలు కలిగి హృదయాకర్షకంగా సుబోధకంగా ఉంటుంది.

విలువలతో కూడిన సాహిత్య వారసత్వంలో సింహాసన ద్వాత్రింశిక ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. కథాకథన కళ, నైతిక సందేశం, రాజకీయ - సామాజిక దర్శనం అన్నీ సమన్వయమైన ఈ కావ్యం కేవలం విక్రమార్కుని సాహసకృత్యాల గాథ మాత్రమే కాక ఆ కాలపు సమాజ నిర్మాణాన్ని, వ్యక్తి ధర్మాన్ని, రాజనీతిని ప్రతిబింబించే గ్రంథరత్నం. సింహాసన ద్వాత్రింశికలో కొరవి గోపరాజు నైతిక, సామాజిక, మానవతా విలువలను కథల రూపంలో అత్యంత ప్రభావవంతంగా ప్రతిపాదించారు. ఈ కావ్యంలో గురుభక్తి, సత్సంగతి, పరోపకారం, దానధర్మం, సత్యం, వినయం, ఆత్మనియంత్రణ, శీలం, కృతజ్ఞత, వాక్పటిమ వంటి విలువలు కథల రూపంలో జీవవంతంగా ప్రతిఫలించాయి. ముఖ్యంగా ప్రతి కథలోని పద్యాలు వ్యక్తి జీవితానికి మార్గనిర్దేశం చేసే ధర్మసూత్రాలుగా నిలుస్తాయి.

ప్రస్తుత సమాజంలో నైతిక విలువల క్షీణత, వ్యక్తిగత స్వార్థం, వ్యసనాలు, మానవ సంబంధాల్లో విశ్వాస సంక్షోభం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వంటి సమస్యలు పెరుగుతున్న సందర్భంలో సింహాసన ద్వాత్రింశికలో ప్రతిపాదించిన విలువలు అత్యంత ప్రాసంగికంగా మారాయి. అందువల్ల ఈ పరిశోధన పత్రం ద్వారా కావ్యంలో ప్రతిఫలించిన నైతిక విలువలను విశ్లేషించి, అవి ఆధునిక సమాజానికి ఎలా ఉపయుక్తమవుతాయో పరిశీలించడం ప్రధాన లక్ష్యం. ఈ విధంగా సింహాసన ద్వాత్రింశిక తెలుగు సాహిత్యంలో నీతిబోధక కావ్యంగా మాత్రమే కాకుండా, సమాజానికి మార్గనిర్దేశం చేసే శాశ్వత సాహిత్య సంపదగా నిలుస్తుందని ఈ పత్రం స్పష్టం చేస్తుంది.

## 2. సింహాసన ద్వాత్రింశిక: నీతిబోధ -సామాజిక చైతన్యం: పద్య విశ్లేషణ

సింహాసన ద్వాత్రింశికలో నైతిక, సామాజిక విలువలను కొరవి గోపరాజు చాలా అత్యద్భుతంగా వర్ణించారు.

సింహాసన ద్వాత్రింశికలో దశమ ఆశ్వాసంలో జ్యోతిష్కుడు ఒక సందర్భంలో గ్రహస్థితులు తెలుపుతున్న సందర్భంలో

**గురువును దేవరగా స**
**త్పురుషుని గురువుగా నిజాశ్రితుని బ్రాణముగా**
**బరవనితను గన్నతల్లి గ**
**బరధనమును విషంబుగాఁగ భావింపదగున్.** (సిం.ద్వా. ఆశ్వా.10, ప.13)

అనే ఈ పద్యం ద్వారా వ్యక్తి యొక్క ప్రవర్తనను, ఆలోచనా తీరును దిశానిర్దేశం చేసే నాలుగు సూత్రాలను విశ్లేషించవచ్చు:

1. విజ్ఞానం పట్ల గౌరవం:

"గురువును దేవరగా, సత్పురుషుని గురువుగా" – "గురువును దేవరగా" అనే ఉపదేశం భారతీయ సంస్కృతిలో గురువుకు ఇచ్చిన గొప్ప స్థానాన్ని వివరిస్తుంది. విద్యను నేర్పే గురువు దైవంతో సమానం. గురువు కేవలం పాఠం చెప్పేవాడు కాదు; మనసును తీర్చిదిద్దే శిల్పి. గురువు చెప్పే మాటలు వినకపోవడం వలన నేటి సమాజంలో పిల్లలు చెడు ప్రవర్తనలకు లోనవుతున్నారు. సమకాలీన సమాజంలో గురు-శిష్య సంబంధం దూరమవుతున్న సందర్భంలో ఈ విలువ ఎంతో ప్రాసంగికము.

"సత్పురుషుని గురువుగా" అనే అంశం మనకంటే శ్రేష్ఠమైన లక్షణాలు కలిగిన వారు ఎవరైనా మనకు గురువని అంగీకరించాలి అనే విషయాన్ని తెలియజేస్తుంది. అంటే మంచి ఎక్కడ ఉన్నా దానిని గురువుగా స్వీకరించాలి. తద్వారా మనలో నిత్యం నూతన విషయాలు నేర్చుకునే విధానం అలవడుతుంది. అలాగే తోటివారిని, వారి ప్రతిభను

International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881(Print); Impact Factor :10.16(2026); IC Value:5.16; ISI Value:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

గౌరవించే గుణం పెంపొందుతుంది.

2. ఆశ్రిత రక్షణ:

"నిజాశ్రితుని బ్రాణముగా" — తనను నమ్ముకుని వచ్చిన వారిని, తన దగ్గర పనిచేసే వారిని లేదా తనపై ఆధారపడిన వారిని కాపాడటం మన బాధ్యతగా భావించి, వారికి మనం నమ్మకంగా నిలబడి, అభయాన్ని ఇవ్వాలి. మోసం చేయకూడదు. ఇది నాయకత్వ లక్షణానికి పునాది. నేటి కాలంలో ప్రాణ స్నేహితులని, కుటుంబంలోని వారిని కూడా మోసం చేయడం జరుగుతుంది. విశ్వాసం, నిజాయితీతో కూడిన స్నేహబంధం సామాజిక జీవనానికి ప్రధానమైనది. నమ్మకద్రోహం, విరోధం, వంచన అత్యధికంగా ఉన్న నేటి కాలంలో ఈ ఉపదేశం నైతిక సంబంధాలను పునరుద్ధరిస్తుంది.

3. శీలము:

"పరవనితను గన్నతల్లిగా" — పరాయి స్త్రీని తల్లిగా గౌరవించడం అనేది అత్యున్నతమైన సంస్కారం. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వం అతను ఇతరులను చూసే దృష్టిని బట్టి ఉంటుంది. ఈ ఉపదేశం స్త్రీ గౌరవం, కుటుంబ వ్యవస్థ పరిరక్షణ, సమాజ శీలత వంటి అంశాలను బలపరుస్తుంది.

4. నిజాయితీ:

"పరధనమును విషంబుగా" — ఎదుటివారి సంపదను చూసి ఆశపడకూడదు. కష్టపడకుండా వచ్చే పరాయి ధనం విషం లాంటిది, అది జీవితాన్ని నాశనం చేస్తుంది. దురాశ, అక్రమార్జన, లంచం వంటి అనైతిక కృత్యాలు మనిషి పతనానికి కారణం అవుతాయి.

నేటి ఆధునిక జీవనశైలికి ఈ విలువలు ఎంతగానో అవసరం. నేటి విద్యా రంగాల్లో గురువులను, అనుభవజ్ఞులను గౌరవించి వారి నుండి నేర్చుకోవడం వల్ల త్వరగా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు. ఆశ్రితులను ప్రాణంగా చూసుకోవడం అంటే సంస్థల్లో తన కింద పనిచేసే ఉద్యోగుల క్షేమాన్ని కోరడం. వారిని కేవలం వనరులుగా కాక, మనుషులుగా గౌరవించడం. పరధనాన్ని విషంగా భావించడం అంటే ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న అవినీతి, మోసపూరిత లావాదేవీలకు దూరంగా ఉండటం. మన కష్టార్జితం కాని ఏ సొమ్ము మనకు ఆనందాన్ని ఇవ్వదు. సమాజంలో స్త్రీల పట్ల భద్రత, గౌరవం పెరగాలంటే ప్రతి వ్యక్తి ఈ పద్యాన్ని తన జీవన విధానంగా మార్చుకోవాలి.

ఈ పద్యం ఒక సంపూర్ణ జీవన చిత్రపటాన్ని మన ముందు ఉంచుతుంది. గురువు పట్ల భక్తి, సమాజం పట్ల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

గౌరవం, ఆశ్రితుల పట్ల బాధ్యత, మరియు వ్యక్తిగత శీలం. ఇవే మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దుతాయి.

సింహాసన ద్వాత్రింశికలో దశమాశ్వాసంలో జ్యోతిష్కుడు కరువు వచ్చినప్పుడు అన్నాన్ని, నీరు లేనప్పుడు నీటిని శరణార్థికి దానం ఇవ్వాలి అని తెలియజేస్తూ చెప్పిన క్రింది పద్యం,

**“కృత్యాకృత్య విచారము**
**నిత్యోచిత దానమాత్మ నియమము బుధ సాం**
**గత్యము పరోపకారము**
**సత్యము వినయంబు నయము జరుపగవలయున్”. (సిం.ద్వా. ఆశ్వా.10, ప.15)**

మనిషిని ఉత్తముడిగా తీర్చిదిద్దే ప్రధాన అంశాలను వివరిస్తుంది. “కృత్యాకృత్య విచారము” అనే మొదటి పాదం విచక్షణ జ్ఞానానికి పునాది. మనిషి ఏ పని చేయాలి, ఏది చేయకూడదు అన్న సందేహం వచ్చినప్పుడు ఏది మంచి, ఏది చెడు అని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. కేవలం వేగం కాదు, వివేకం ముఖ్యం. ఇది మనిషిని తప్పుడు దారిలో వెళ్లకుండా రక్షిస్తుంది. ఈ వేగవంతమైన యాంత్రిక జీవితంలో మనుషులు ఆలోచించకుండా చేసే పొరపాట్లే ఎక్కువ. కాబట్టి ఒక నిర్ణయం తీసుకునే ముందు ఏది ధర్మం ఏది అధర్మమనే విచక్షణ అవసరం.

“నిత్యోచిత దానం” పరోపకారానికి జీవం పోస్తుంది. దానం అంటే ధనం ఇవ్వడం మాత్రమే కాదు; మనసు, సమయం, జ్ఞానం, శక్తి వంటి వాటిలో ఏది ఇతరులకు మేలు చేసినా అది దానమే. “ఆత్మనియమము” వ్యక్తి అంతర్గత శక్తిని నిర్దేశిస్తుంది. కావున మనసును, ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవాలి. మనిషికి శత్రువు బయట వ్యక్తి కాదు, తన నియంత్రణలో లేని మనస్సే తనకి శత్రువు. కొన్నిసార్లు మనిషి ఏం చేస్తున్నాడో మరచి ప్రవర్తిస్తాడు. కావున తన ఆత్మను తాను నియంత్రణలో ఉంచుకోవాలి.

“బుధసాంగత్యము” ఒక సామాజిక విద్యా విధానం. జ్ఞానులతో, మంచి మార్గంలో స్నేహం చేయడం ద్వారా మన వ్యక్తిత్వం కూడా అలాగే తయారవుతుంది. మంచి మిత్రులు మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతారు. చెడ్డవారి సాంగత్యం మనల్ని చెడు వైపు నడిపిస్తుంది. “ఒక మంచి స్నేహితుడు గ్రంథాలయంతో సమానం” కావున మంచివారితో (పండితులతో) స్నేహం చేయటం అనేది జీవితంలో ఉన్నత ప్రమాణాలను అందుకోవటానికి తోడ్పడుతుంది.

“పరోపకారం, సత్యం, వినయము, నయము (నీతి)” అనే అంశాలు నైతికతకు నాలుగు స్తంభాలు. పరోపకారం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మనిషిని సామాజిక జీవిగా నిలబెడితే, సత్యం వ్యక్తి స్వభావానికి పేరు తెస్తుంది. వినయం అహంకారాన్ని తొలగించి మంచి సంబంధాలను ఏర్పరుస్తుంది. నయము (నీతి) మాత్రం నైతికతను సాధారణ జీవనంలో అమలు చేసే కళ. ఈ విషయాలు నేటి కాలంలోని ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతాయి.

ఈ పద్యంలోని సూత్రాలు నేటి 'వ్యక్తిత్వ వికాసానికి' ప్రాతిపదికల వంటివి. ఆవేశంలో కాకుండా, ఫలితాలను బేరీజు వేసుకుని (కృత్యాకృత్య విచారము) నిర్ణయాలు తీసుకోవడం నేటి కార్పొరేట్ ప్రపంచంలో చాలా ముఖ్యం. 'బుధ సాంగత్యము' అంటే నేటి కాలంలో నైపుణ్యం కలిగిన వ్యక్తులతో, మెంటార్లతో సంబంధాలు కలిగి ఉండాలి. ఇది భవిష్యత్ ఎదుగుదలకు తోడ్పడుతుంది. ఆత్మ నియమం, వినయం అనేవి భావోద్వేగాలను నియంత్రించుకోవడంలోనూ, ఇతరులతో సామరస్యంగా మెలగడంలోనూ సహాయపడతాయి. 'పరోపకారం' మరియు 'దానం' అనేవి కేవలం వ్యక్తులకే కాదు, సంస్థలకు కూడా సామాజిక బాధ్యత. బుద్ధి, దానం, ఉపకారం, సత్యం, వినయం, నియమాల కలయికే ఈ పద్యం. ఈ లక్షణాలు అలవర్చుకున్న వ్యక్తి ఏ రంగంలోనైనా తిరుగులేని విజయాన్ని సాధిస్తాడు.

సింహాసన ద్వాత్రింశికలో ప్రథమ ఆశ్వాసంలో భోజ మహారాజుకి మొదటి సాలభంజిక చెప్పిన ససేమిరా కథ లోనిది కింది పద్యం.

**గోదానము ధనదానము**
**భూదానము నన్నదానమును బధిక హితాం**
**భోదానము నుత్తమ వి**
**ద్యాదానము గూడ నభయదానము సరియే.** (సిం. ద్వా. ఆశ్వా.1, ప.279)

ఈ పద్యం దాతృత్వాన్ని ఒక పరంపరగా విస్తరించి చూపుతుంది. ఈ లోకంలో ఏమీ ఆశించకుండా ఇతరులకు ఉదారంగా ఇవ్వడాన్నే దానం అనవచ్చు. ఏ దానం చేసిన చిత్తశుద్ధితో, కల్మషం లేని మనసుతో చేస్తే అది తప్పకుండా సత్ఫలితాలను ఇస్తుంది. ఆహారం, నీరు, భూమి, ధనం ఇవన్నీ మానవ జీవితానికి అవసరమైన మూల వనరులే. అందువల్ల వీటిని దానంగా ఇస్తే మనిషి జీవించడానికి అవసరమైన సౌకర్యాలు అందుతాయి. కానీ, 'అభయం' అనేది ఆ మనిషి ఉనికికే రక్షణ కల్పిస్తుంది. ప్రాణాపాయంలో ఉన్నవారిని ఆదుకోవడం అనేది మానవత్వానికి పరాకాష్ఠ. రాజకుమారుడిని ఎలుగుబంటి పులి బారి నుండి రక్షిస్తానని అభయాన్ని కల్పించింది. ఇలా మనల్ని నమ్మి వచ్చిన వారికి, ఆపదలో ఉన్నవారికి అభయాన్ని కలిగించాలి. నమ్మకం ఉంచిన వారి ప్రాణాన్ని కాపాడడం దానాలలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

శ్రేష్ఠమైనది. ఆధునిక సమాజంలో ఇది రెండు అభిప్రాయాలుగా చూడవచ్చు:

1. శారీరక రక్షణ :- ప్రమాదంలో ఉన్నవారికి సహాయం చేయటం.

2. మానసిక - సామాజిక రక్షణ :- బాధలో ఉన్న వారికి మద్దతు ఇవ్వటం, ఆశ్రయం, ధైర్యం అందించటం.

ఈ రెండు రకాల సహాయం మనిషి మనుగడకు అత్యంత ప్రధానమైనవి. వ్యక్తిగత సంబంధాల్లోనూ, సమాజ పాలనలోనూ, ప్రభుత్వ పరిపాలనలోనూ అభయదానం నైతికతకు శిఖరం వంటిది. ప్రభుత్వం పౌరులకు కల్పించే రక్షణ, చట్టం ముందు అందరికీ సమాన హక్కులు కల్పించడం ఒక రకమైన అభయదానమే. భయం లేని సమాజంలోనే మనిషి పూర్తిస్థాయిలో వికాసం చెందుతాడు. ప్రమాదంలో ఉన్నవారిని ఆదుకోవడం బాధితులకు ఆశ్రయం కల్పించడం వంటివి ఆధునిక కాలపు అభయదానాలు.

మనిషి తన దగ్గర ఉన్న సంపదను, జ్ఞానాన్ని, ఆఖరికి తన శక్తిని (అభయం) ఇతరుల కోసం వెచ్చించినప్పుడే ఆ జీవితం సార్థకమవుతుందని ఈ పద్యం నిరూపిస్తుంది. అన్ని దానాల లక్ష్యం ఎదుటివారి కష్టాన్ని తొలగించడమే.

**వెడఁగు లగుజనుల వృద్ధుల**
**బడుగులనుం బ్రోవలేని బ్రదుకొక బ్రదుకే**
**యడిగెడు వారలు గలిగినఁ**
**బుడమంతయు నిచ్చి వారిఁ బుచ్చెద వేడ్కన్. (సిం. ద్వా. ఆశ్వా.1, ప.179)**

ఈ పద్యం దానగుణానికి మకుటం వంటిది. సమాజంలో అట్టడుగున ఉన్నవారిని, అసహాయులను ఆదుకోవడమే ఒక వ్యక్తి యొక్క పరమావధి అని ఇక్కడ కవి ఉద్ఘాటించారు. అమాయకులు, వృద్ధులు, మరియు శక్తిహీనులైన పేదవారిని రక్షించలేని లేదా ఆదుకోలేని జీవితం అసలు ఒక జీవితమే కాదు. సహాయం కోరి వచ్చే వారు ఉంటే, ఈ భూమినంతటిని దానంగా ఇచ్చి అయినా సరే, వారిని సంతోషంగా పంపాలి.

ఈ పద్యం దాతృత్వాన్ని కేవలం 'ఇవ్వడం' అనే ప్రక్రియగా కాకుండా, ఒక బాధ్యతగా చూపిస్తుంది. లోకంలో అందరూ సమానమైన శక్తి సామర్థ్యాలతో ఉండరు. మోసపోయే అవకాశం ఉన్నవారిని ఆదుకోవడం, శారీరక శక్తి క్షీణించిన వారికి (వృద్ధులు) అండగా ఉండటం, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారిని పైకి తీసుకురావడం వంటివి చేయలేనప్పుడు మనిషి సంపాదించిన సంపదకు గానీ, హోదాకు గానీ విలువ ఉండదు. "పుడమంతయు నిచ్చి" అనే మాట దాత యొక్క ఉదారతకు నిదర్శనం. తన దగ్గర ఉన్నదంతా పోయినా పర్వాలేదు కానీ, నమ్మి వచ్చిన వాడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఖాళీ చేతులతో వెనక్కి వెళ్లకూడదు అనే ఉన్నతమైన సంకల్పం ఇందులో కనిపిస్తుంది.

చివరగా "వేడ్కన్" (సంతోషంతో) అనే పదం చాలా కీలకం. దానం అనేది అయిష్టంగానో, మొక్కుబడిగానో చేసేది కాదు. ఎదుటివారి కష్టాన్ని తీరుస్తున్నందుకు కలిగే ఆనందంతో చేసేదే నిజమైన దానం.

ఈ పద్యాన్ని నేటి కాలానికి అన్వయిస్తే రెండు ప్రధాన కోణాలు కనిపిస్తాయి. ఒకటి కేవలం ధనవంతులే కాదు, సామాన్యులు కూడా తమకు తోచిన రీతిలో వికలాంగులకు, వృద్ధాశ్రమాలకు లేదా అనాథ పిల్లల విద్యకు సహాయం చేయాలి. ఇది కేవలం దయ కాదు, సామాజిక సమతుల్యతకు అవసరమైన పని. రెండు సమాజంలో బలహీన వర్గాలకు చట్టపరమైన, సామాజికమైన రక్షణ కల్పించాలి. ప్రభుత్వాలు సంక్షేమ పథకాల ద్వారా "బడుగు, బలహీన వర్గాలను" రక్షించడమే రాజధర్మంగా భావించాలి.

**మంత్రము లేని సంధ్యయును మౌనము లేని తపంబు వేదవి**
**తంత్రము లేని యాగముఁ బదజ్ఞత లేని కవిత్వము న్సదా**
**తంత్రులు లేని వీణయును దానకరాగము లేని గీతమున్**
**మంత్రులు లేని రాజ్యము సమానములిన్నియు వ్యర్థకార్యముల్.** (సిం. ద్వా. ఆశ్వా.1, ప.191)

మంత్రము తెలియకుండా చేసే సంధ్యావందనం, మౌనం (ఏకాగ్రత) లేని తపస్సు, వేద విధివిధానాలు తెలియని యాగం, పదాల అర్థం లేదా ప్రయోగం తెలియని కవిత్వం, తీగలు లేని వీణ, రాగయుక్తం కాని పాట, సరైన మంత్రులు లేని రాజ్యం ఉన్నా లేనట్టే, అంటే ఇవి ఎందుకూ పనికిరాని వ్యర్థమైన కార్యాలు. ఈ పద్యం ఏ పనైనా చేసేటప్పుడు దానికి ఉండవలసిన మూల వనరు గురించి వివరిస్తుంది. దీనిని మనం మూడు కోణాల్లో చూడవచ్చు:

ఒకటి, కేవలం కర్మకాండలు చేస్తే సరిపోదు. సంధ్యావందనానికి 'మంత్రం', యజ్ఞానికి 'విధి' ముఖ్యం. అంటే మనం చేసే పని వెనుక ఉన్న శాస్త్రీయత లేదా పద్ధతి తెలియకపోతే ఆ శ్రమ వృథా అవుతుంది. రెండు, వీణకు తీగలు, పాటకు రాగం ఎలాగో, ఒక వస్తువుకు లేదా కళకు దాని అంతర్గత గుణం అలా ఉండాలి. అది లేనప్పుడు ఆ వస్తువు రూపం ఉన్నా ప్రయోజనం ఉండదు. మూడు, "మంత్రులు లేని రాజ్యము" అనే పాదం అత్యంత కీలకమైనది. ఒక రాజు ఎంత శక్తివంతుడైనా, సరైన సలహాలిచ్చే మంత్రులు లేకపోతే ఆ రాజ్యం పతనమవుతుంది. ఇక్కడ 'మంత్రి' అంటే విజ్ఞత కలిగిన మార్గదర్శి అని అర్థం.

నేటి కాలంలో డిగ్రీలు ఉన్నా సబ్జెక్టు పట్ల జ్ఞానం లేకపోతే ఉద్యోగంలో రాణించలేము. ఏ రంగంలోనైనా పని

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

పట్ల పూర్తి అవగాహన ఉండాలి. ఒక సంస్థ లేదా దేశం అభివృద్ధి చెందాలంటే కేవలం ఒక్క నాయకుడి వల్ల సాధ్యం కాదు. సరైన వ్యూహకర్తలు, నిపుణులు ఉండాలి. మంత్రులు లేని రాజ్యం ఎలా వ్యర్థమో, సరైన కార్యాచరణ లేని సంస్థ కూడా అలాగే విఫలమవుతుంది. మానవ సంబంధాల్లో కూడా 'ప్రేమ' లేని మాట, 'నిజాయితీ' లేని స్నేహం వ్యర్థమని ఈ పద్యం పరోక్షంగా హెచ్చరిస్తుంది. ఏదైనా కార్యం విజయవంతం కావాలంటే దానికి కావాల్సిన మూలసూత్రాన్ని పట్టుకోవాలి.

పై పద్యం 'దానం చేయాలి' అనే సామాజిక బాధ్యతను నేర్పితే, ఈ పద్యం మనం చేసే 'పని'లో ఉండవలసిన నాణ్యతను, చిత్తశుద్ధిని, ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ఆత్మ లేని శరీరం ఎలా వ్యర్థమో, పద్ధతి లేని పని కూడా అలాగే నిష్ప్రయోజనం.

**జూదమున నలుఁడు చెడియెను**
**జూదంబున నట్టిధర్మజుండును జెడియెన్**
**జూదమున ధాతువాదము**
**వాదంబునఁ దొరఁ జేటవశ్యము గలుగున్.** (సిం. ద్వా. ఆశ్వా.10, ప.95)

పూర్వం నలమహారాజు జూదం వల్ల తన రాజ్యాన్ని కోల్పోయి చిక్కుల్లో పడ్డాడు. సాక్షాత్తూ యమధర్మరాజు అంశతో పుట్టిన ధర్మరాజు అంతటి వాడు కూడా జూదం వల్లనే సర్వస్వం పోగొట్టుకుని అడవుల పాలయ్యాడు. కాబట్టి జూదం, రసవాదం, అనవసరమైన వాదాలు చేసే వారికి నాశనం అనేది తప్పకుండా సంభవిస్తుంది.

ఈ పద్యం మనిషిని పతనం చేసే బలహీనతలను ఎత్తి చూపుతుంది. మనం ఏదైనా చెబితే వినకపోవచ్చు, కానీ చరిత్రను చూసి నేర్చుకోవాలి. నలుడు, ధర్మరాజు వంటి అత్యంత వివేకవంతులు, ధర్మపరులే జూదం అనే మాయలో పడి సర్వస్వం కోల్పోయారు. ఎంతటి గొప్పవారికైనా సరే, వ్యసనం అంటుకుంటే విచక్షణ జ్ఞానం నశిస్తుందని ఈ పద్యం హెచ్చరిస్తుంది.

అలాగే "ధాతువాదం" అంటే ఇనుమును బంగారం చేయాలనుకునే విద్య. అంటే కష్టపడకుండా, అడ్డదారిలో అతి తక్కువ సమయంలో కోటీశ్వరులు కావాలనే తపన. అటువంటి అతి ఆశ మనిషిని ఉన్నది కూడా పోగొట్టుకునేలా చేస్తుంది. అంతేకాకుండా అహంకారంతో చేసే వాదోపవాదాలు శత్రుత్వాన్ని పెంచి, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తాయి. మనిషి తన శక్తిని ప్రయోజనకరమైన పనుల్లో పెట్టాలి తప్ప, పనికిరాని తర్కాలతో వృథా చేయకూడదు.

ప్రస్తుతం యువత ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ ద్వారా డబ్బులు సంపాదించాలనే వ్యామోహంలో పడి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రాణాలు, ఆస్తులు కోల్పోతున్నారు. "ధర్మరాజే ఓడిపోయాడు, మనమెంత?" అనే స్పృహ కలిగించడమే ఈ పద్యం యొక్క ఉద్దేశ్యం. మల్టీ లెవల్ మార్కెటింగ్ వంటి అడ్డదారులు "ధాతువాదం" వంటివే. శ్రమ లేని సంపాదన ఎప్పుడూ నిలబడదు. నేడు సమాజంలో పనికిరాని విషయాలపై చర్చలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్ వంటివి 'అనవసర వాదం'' కిందికే వస్తాయి. ఇవి మానసిక ప్రశాంతతను హరిస్తాయి.

దానగుణం ఉండాలి, పనిలో నైపుణ్యం ఉండాలి, కానీ వ్యసనాల జోలికి వెళ్ళకూడదు. ఈ మూడింటిని పాటించినప్పుడే మానవ జీవితం పరిపూర్ణమవుతుంది.

**పలుకఁ దగినపలుకు పలుకక యున్నను**
**బలుకు వినియు వినని పగిది నున్న**
**బలుకఁ జూచువానిఁ బలుకకు మన్నను**
**బలుకులేల తల్లి సొలయు నతని.** **(సిం. ద్వా. ఆశ్వా.5, ప.48)**

మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడకపోయినా, ఎదుటివారు చెబుతున్న మంచి మాటలను వినకుండా నటించినా, లేదా మాట్లాడాలని ఉత్సాహపడుతున్న వాడిని మాట్లాడవద్దని నిరోధించినా అటువంటి వారిని సరస్వతీ దేవి (పలుకుల తల్లి) వరించదు. అంటే, ఆ వ్యక్తికి వాక్శుద్ధి లేదా వాక్పటిమ నశిస్తుంది.

ఈ పద్యం మానవ సంబంధాల్లో 'మాట' ఎంత కీలకమైందో మూడు కోణాల్లో చూపిస్తుంది:

1. సమయపాలన: "పలుకఁ దగినపలుకు పలుకక యున్నను" — న్యాయం జరగాల్సిన చోట లేదా ఒకరికి సహాయం చేయాల్సిన చోట మౌనంగా ఉండటం నేరం. నిజం చెప్పాల్సిన సమయంలో భయంతోనో, స్వార్థంతోనో నోరు విప్పకపోవడం వల్ల జీవితాలు, వ్యవస్థలు దెబ్బతింటాయి.

2. శ్రవణ శక్తి: "పలుకు వినియు వినని పగిది నున్న" – ఇతరులు చెప్పే విజ్ఞానాన్ని లేదా సలహాలను అలక్ష్యం చేయడం అహంకారానికి నిదర్శనం. మంచి మాటలను వినడం కూడా విద్యలో ఒక భాగమే. వినని వారు నూతన అంశాలు నేర్చుకోలేరు.

3. భావప్రకటనా స్వేచ్ఛ: ఎవరైనా ఒక మంచి విషయాన్ని చెప్పాలని ప్రయత్నిస్తున్నప్పుడు వారిని అడ్డుకోవడం (పలుకకు మన్నను) తప్పు. ఇతరుల అభిప్రాయాలను గౌరవించని సమాజంలో కొత్త ఆలోచనలు పుట్టవు.

నేటి కాలంలో 'ఏమి మాట్లాడుతున్నాం' అనే దానికంటే 'ఎప్పుడు, ఎలా మాట్లాడుతున్నాం' అనేది ముఖ్యం. కార్యాలయాల్లో సరైన సమయంలో సరైన అభిప్రాయం చెప్పకపోతే వృత్తిపరంగా వెనకబడిపోతారు. సమాజంలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అన్యాయం జరుగుతున్నప్పుడు 'నాకెందుకులే' అని మౌనంగా ఉండటం కూడా ఈ పద్యం ప్రకారం వ్యర్థమే. బాధ్యత గల పౌరుడిగా గళం విప్పడం అవసరం. నేటి సోషల్ మీడియా యుగంలో అందరూ మాట్లాడేవారే, వినేవారు కరువయ్యారు. ఎదుటివారి వాదనను పూర్తిగా వినడం అనేది ఒక గొప్ప లక్షణం. అది లేనిచోట విద్వత్తు ఉండదు.

పై పద్యాలు దానం, పనిలోని నాణ్యత, మరియు వ్యసన రాహిత్యం గురించి చెప్తే, ఈ పద్యం 'వాక్శుద్ధి' గురించి చెప్తుంది. మనిషికి మౌనం ఎంత ఆభరణమో, అవసరమైనప్పుడు మాట్లాడటం అంతకంటే గొప్ప అలంకరణ. వీటన్నింటినీ సమన్వయం చేసుకున్నవాడే సంపూర్ణ మానవుడు.

సింహాసన ద్వాత్రింశిక మనకు చెప్పే పరమ సందేశం ఏంటంటే ' అధికారం, రాజ్యం, సంపద ఇవన్నీ తాత్కాలికం. కానీ ధర్మం, నైతికత, పరోపకారం ఇవి శాశ్వతం'. ఈ విలువల స్థిరత్వమే విక్రమార్కుని సింహాసనానికి స్వరూపం.

## ముగింపు:

సింహాసన ద్వాత్రింశిక తెలుగు సాహిత్యంలో నైతిక, సామాజిక, మానవతా విలువలను సమగ్రంగా ప్రతిపాదించిన ప్రముఖ కథాకావ్యంగా నిలిచింది. కొరవి గోపరాజు ఈ కావ్యంలో కథా రమ్యతతో పాటు ధర్మబోధను సమన్వయపరచి, వ్యక్తి జీవితాన్ని సన్మార్గంలో నడిపించే అనేక విలువలను ప్రతిపాదించారు. గురుభక్తి, సత్సంగతి, దానగుణం, పరోపకారం, సత్యం, వినయం, ఆత్మనియంత్రణ, వాక్పటిమ, శీలం, అభయదానం వంటి విలువలు ఈ కావ్యంలో శాశ్వత జీవన సూత్రాలుగా ప్రతిఫలించాయి.

ఈ వ్యాసంలో విశ్లేషించిన పద్యాల ద్వారా సింహాసన ద్వాత్రింశిక కేవలం విక్రమార్కుని వైభవాన్ని వర్ణించే కావ్యం మాత్రమే కాకుండా, సమాజ నిర్మాణానికి అవసరమైన నైతిక దార్శనికతను అందించే గ్రంథమని స్పష్టమవుతుంది. ముఖ్యంగా వ్యక్తి ప్రవర్తన, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆశ్రిత రక్షణ, వ్యసనాల ప్రమాదం, దాతృత్వ మహిమ వంటి అంశాలను కవి అత్యంత సహజంగా, జీవితానుభవంతో ప్రతిపాదించారు.

ప్రస్తుత సమాజంలో విలువల క్షీణత, అవినీతి, మానవ సంబంధాలలో నమ్మక సంక్షోభం, యువతలో వ్యసనాల పెరుగుదల వంటి పరిస్థితుల మధ్య ఈ కావ్యం ద్వారా ప్రతిఫలించిన నైతిక బోధనలు అత్యంత అవసరం. ఆధునిక జీవన విధానంలోనూ ఈ విలువలను అన్వయించుకోవడం ద్వారా వ్యక్తిగత వికాసం, సామాజిక సమతుల్యత,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మానవీయ దృక్పథం బలపడతాయి.

అందువల్ల సింహాసన ద్వాత్రింశికను కేవలం పౌరాణిక కథాకావ్యంగా మాత్రమే కాకుండా, ధర్మనీతి, నాయకత్వం, మానవతా దృక్పథం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే సాహిత్య గ్రంథంగా చూడాలి. తెలుగు సంస్కృతిలోని శాశ్వత నైతిక విలువలను తరతరాలకు అందించే మహోన్నత సాహిత్య సంపదగా ఈ కావ్యం చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**ఉపయుక్త గ్రంథ సూచిక:**


1. కనకదుర్గ, జంధ్యాల.1995. ***తెలుగు స్వతంత్ర కథా కావ్యాలు - స్త్రీ జనజీవన చిత్రణ.*** హైదరాబాదు: పద్మావతి ఆర్ట్ ప్రింటర్స్.
2. గోపరాజు, కొరవి. 1936. ***సింహాసనద్వాత్రింశిక.*** (ప్రథమ భాగము). కాకినాడ: ముద్రాక్షరా శాల.
3. గోపరాజు, కొరవి. 1982. ***సింహాసన ద్వాత్రింశిక.*** హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.
4. నాగయ్య, జి. (2021). ***తెలుగు సాహిత్య సమీక్ష*** (రెండవ సంపుటి). నవ్య పరిశోధక ప్రచురణలు. హైదరాబాదు.
5. భూమయ్య, అనుమాండ్ల.1983. ***కొరవి గోపరాజు సాహిత్య విశ్లేషణ.*** వరంగల్: అశోక కృష్ణ ఆఫ్ సెట్ ప్రింటర్స్.
6. శేషుబాబు, నారాయణం.2012. ***ప్రాచీనాంధ్ర కథాకావ్యాలు - నీతిబోధ***. హైదరాబాదు: తెలుగు అకాడమీ.